**ఒరే అబ్బోడా** ... అమ్మా లచ్చివీ!

ఒరే నాయినా పర్దేసూ ... ఒరె ఒరె ... ఒకసా రిట్రంండ్రా!

ఎందుకు రాట్ట పరిగిత్తా ఉండారే? ... యాడ కొంపలంటక పోతా ఉండాయనీ ... యాడేం పుట్టే మునిగి పోతా ఉండాదనీ?... ఒరె ఒరే! ఎందుకు రాట్ట పరిగిత్తారు? ... తొందరపణ్ణ గొడ్డు తాగేది మురికి నీళ్ళేరా! ఒరె ఒరె సామీ! ఒక సారిట్రంండ్రా! ఈ మాటట్టా సెవల్లో ఏసుకోని పొండ్రా! ...

ఒరె యదవల్లాలా! నెత్తిన్నోరు బెట్టుకోని మొత్తుకుంటా ఉంటే గూడ సెవల్లో ఏదన్నా సెట్లు మొల్సినాయా? తిరిగీ మల్లీ సూడకుండా ఎవురో ఎంటబడి తరువుతున్నట్టు పరిగిత్తా ఉండారే!

అన్నా! అన్నా! ఎవురన్నా ఆడొచ్చేది? దానెమ్మను గొట్ట! కండ్లు జించుకుంటే గూడ కనపరాలేదే?... ఆఁ! నువ్వా సీనర వోళ సిన్నపరెడ్డన్నా! అన్నాన్నా! ఆ పిలకాయి లెట్టా నా మా టినేటట్టుగా లేను. నువ్వన్నా ఒక మాట సెప్పన్నా! సెప్పుడు మాట్లని సెడిపోయే నోళ్ళుండారు. సెప్పిం దినకుండా సెడి పాయే నోళ్ళుండారు. ఈ కాలం పిలకాయి లన్నా యింగా సెడిపోతారు. సెడిపోతే సేరదీసేవాళ్ళుండ్రు. అన్నా! సిన్నపరెడ్డన్నా! నువ్వన్నా సెప్పన్నా!

ఎంతసేపన్నా! ఒకొక్క కొరికినంతసేపు. అట్టా నిలబడమను. సెప్పేస్తా—మల్లా వాళ్ళబ్బతోడు. ఇంటే ఇన్నీ, ఇనకపోతే పోనీ. ఎవుడి కరమ కెవురు బాద్దులు?

నీ మాట గూడినకుండా ఒక్క మోపన పరిగిత్తా ఉండారే పిల్లనాయాండ్లు? పోనీ పోనీ! ఎందూరం పోతారో పోనీ. ఇసిరినాయి మల్లా ఈడ పడాల్సిందే. ఈళ్ళు గూడా యాణ్ణో ఒక సోట నిలబడాల్సిందే! నిలబడి తిరిగి సూడాల్సిందే! అప్పుడ్తెల్సుకుంటారీ ఎదవలు.

అయినా వాళ్ళ నిమాత్రం లాబ్మే ఉండాది? ఆ వయసులో ఎవుడూ అంతే. సెప్పింది సెవల్లో పడ్డు. పడింది తలకెక్కదు.

నేనే దో మహా బుద్ధిమంతుడి మాదిర ఈపొద్దీ తిన్నె మింద కూలబడి వగస్తా ఉండ. దోవన వచ్చే పొయ్యే వాళ్ళందర్నీ పిల్సి పిల్సి సెప్పాలనుకుంటా ఉండా. ఆ పొద్దు—ఆహా! ఏ పొద్దు? ఆ పొద్దే!— ఒంట్లో అంత రసి ... మోకాళ్ళలో అంత మూల గున్నెప్పుడు నేనొకడ్జెప్పిన మాటిమంటే ఇప్పుడు నేన్జెప్పే మాటినే వాళ్ళుందురు. ఆ పొద్దేవో తల కాయి దమ్మిడి కడిగి ఈ పొద్దు తల్ తలా కొట్ట కుంటే ఎవుడి తల కెక్కుతుంది? ఆహా! ఎందు కెక్కాల్లంట?

అదంతే — ఈ లోకంలో ఎవుడయినా అంతే. కంట్లో అంత కొవ్వుంటే కండ్లే కనబడవు. పేతిలో సిలంతుంటే సెప్పిన మాటే సెవల్లో పడ్డు. ఆ కొవ్వట్లా కరిగిపొయ్యి, ఆ సిలట్టా సేతులు మారిందంటే—నా సామిరంగా! అప్పుడు తెలిత్తింది తెలిస్తే ఏమిలాబం? సేతులు కాల్నాక ఆకులు పట్టు కున్నెట్టు.

అందుకే సెప్తా ఉండా. ఒరే అబ్బోడా! ... అమ్మా లచ్చివీ ... నాయినా పర్దేసూ! నా మా టినండ్రా. ఒక్క సెణ పట్టా నిలబడండ్రా! నిలబడి నే న్జెప్పే దినండ్రా! ఎందు కింతగా బతిమాలా ఉండానంటే —

నాదేం ఉండాది? అంతా అయిపొయ్యింది. కాశ్నా పేసినా. ఒరెబ్బా! వండిన కూడు, వాల్న పొద్దు




ఒకరికోసరం ఉండవంటే ఉంటాయండ్రా? ఉండవురా! అందుకే సెప్తా ఉండా! —

ఇప్పుడు నే నిట్లా గొంతు చించుకుంటా ఉంటే కూడా మీ సెవల్లో పడ్డదు. మీకు నీ పకుట్టు ట్టనిపించలేదు. అదే ఒకప్పుడైతేనా? మాటంటే మాటే. మహామహా మత్తేబులన్నా కానీ ఆ మాటకు బత్తేనికి లేనోళ్ళయినా కానీ—నిలబడండ్రా అంటే నిలబడాల్సిందే!

మణుసులేంది? నిమ్మపొండు నిలబడమంటే నిం బడ్తా ఉండె మీసాల మింద!

మూ డుప్పు రాళ్ళ కింద బెట్టే వాటి మింద బొచ్చుదీసిన టెంకాయి బెట్టే పిడికిలి బిగించినా వంటే — దానెమ్మను గొట్ట! టెంకాయి పిచ్చుల్ పిచ్చుల్!

సెరుగ్గె దొడవ సేత బట్టే కుడిసెయ్యి పైకెత్తే దెబ్బకొక తునక.

గూటం కొండ కుప్పమింద నిలబడి గొంతిస్తే ఆవడ దూరాన మేస్తా ఉండే ఆవులయినా తోకలెత్తు కోని పరిగిత్తా వస్తా ఉండే!

గోయిందు రెడ్డోళ్ళింట్లో ఎర్రెద్దు మణిసి జూస్తే సాలు, పొగురుబోతు గుర్రం మాదిర ముందరి కాళ్ళెత్తి మింద పడ్తా ఉండె. అట్టాంటిది ఒక్క అదిలిం పదిలిస్తే సాలు పిల్లిమాదిర ముడు క్కుంటా ఉండె!

మొగోడంటే వాడన్నా అంటాడుండ్రి.

అట్టాటోణ్ణి. ఏమయిపోతి? గువ్వయిపోతి. ఈ పంచన ముడక్క పోతి. పిలిస్తే పలికేవోళ్ళు లే! పలికితే నిలబడే వోళ్ళు లే!... నిలబడ్తే సెప్పిన మా టినేవోళ్ళు లే? ఏం జెయ్య మంటా సెప్పుండి?—

లేద్దామంటే లెయ్ లేను. లేస్తే కుచ్చోలేను. కడుపు జించుకుంటే కాళ్ళ మీద పడ్తుంది. సించు కోక పోతే యాందో సింత. ఏం జెయ్యాల్ల? ఇట్టా

బతుకింకా ఎన్నాళ్ళు బతకాల్నో ఏవో? ఒకొకప్పుడు ఎందుకీ బతుకు బతికే దనుకుంటా. అనుకుంటే సరిపోతిందా? బతికేది బతక్క పొయ్యేది మన సేతుల్లో ఉండాదా? ఉంటే ఇంకే ఉండాది?

భారతం ఏట్టు అయ్యో ర్రొకడు కత సెప్పవోసెప్పె. నా దెవుడో ఒక రాజంట. ఆ రాజు కెవుడో శాస్త్రం సెప్పినాడంట. పావు కర్సి సచ్చిపోతాడని. సువ్వూ వేసయితే బయిపడ్తాం. వాడు రాజు. నడిసవ్వుద్రంలో ఒంటిస్తంబం మేడ గట్టించి ఆ మేడలోకుచ్చోని ఇంకేడి కెట్టాస్తుంది లే పావని కులకితా ఉన్నాంట. దానెమ్మను గొట్ట రానే వొచ్చిందంట గదన్నా—ఎవడో ఏమ్మపొండొగిటి తెచ్చిస్తే దాన్లో పుట్టిందటగదన్నా! పుట్టీ కరవనే కర్సిందంట గదన్నా!

అట్టాంటప్పుడు సచ్చేదీ బతికేదీ మన సేతుల్లో ఉండాదా?

నే నొక పిచ్చినా కొడుకుని. మన్నేత మన సేతుల్లోనే ఉండాది. సేతుల్లో ఉన్నో సేతనే శాతగా కుండా జేసుకుత్తో ఎదవన్నేను. సేతుల్లో లేని బతుకును గురించి శానా శానా ఆలోసిస్తా ఉండా. నా మాది రెర్రోళ్ళు శానామం దుండా రీ లోకంలో.

ఎట్టాంటి మొనగోడడి కయినా యాపకాయంతె రుంటుంది. యాపకాయంతను ఎలక్కాయంత సేసుకోవచ్చు. యాలగ్గిం జంత సేసుకోవచ్చు. సేసుకున్నోడికి సేసుకున్నంత!

నేనిట్టా సేసుకున్నాను గాబట్టే యిద్దో ఇట్టా ఈ పంచన బడి అగోరిస్తా ఉండా. నా గెతి మీకు పట్టగుడ్డనే యిద్దో ఇట్టా మొత్తుకుంటా ఉండా.

ఒరే అబ్బోడా! ... అమ్మో సుబ్బులూ! ... ఒరె ఒరే ఎంగటేసూ! ... నాంయినా పర్దేసూ! ... ఒకసా రిట్టంర్రా! ... సెప్పేది సెవల్లో ఏసుకొంర్రా!

ఇద్దో సెప్తా ఉండా. ఈ గురుడు గుటుక్కునా డంటే — అంతే! ఇనాలని యీల గర్సుకుంటే కూడా ఇనిపించే వో ళ్ళుంర్డు. అందుకే ఇప్పుడే సెప్పేస్తా ఉండా. తూబెహా! ఈ ముసిలోడేంది? సెప్పేదేంది? మేవినేదేంది? అనుకోకుండా ఇనండి. ఆ తరవాత మీ యిబ్బతోడు.

ఎందు కింత దూరం సెప్తా ఉండానంటే ఆ పొద్దోళ్ళు ఎతుక్కొనొచ్చి సెప్తానన్నె మాట సెవల్లో ఏసుకోనుంటే యిప్పుడీ గతి పట్టేది గాదు.

ఆ పొద్దు. పొద్దు గూట్లో పడ్తా వుంటే తలా రోడు దండారేసె. యాఁవని? "యిందు మూలంగా యావను మందికి తెలియసెప్పే దేమిటంటే—ఈ పొద్దు రేత్తికి రచ్చబండ కాడ గెవర్నమెంటోళ్ళుబుర్ర కత సెప్పిస్తా వుండారు. బుర్రకత సెప్పబొయ్యేది తిరపతి పార్టీ వోళ్ళు. ఆ పార్టీ వోళ్ళంటే అలప సొలప్పంయి నోళ్ళు గాదు. రేడియోలో జెప్పేవోళ్ళు. టీవీలో జెప్పేవోళ్ళు. అట్టాంటోళ్ళు సెప్పే కతను అందురూ ఒచ్చి యినాల్సిందహో!" అని.

వూరు మాటు మణగే యాళకాడ. కురుకురు మీసాలొచ్చే కుర్రకారంతా రచ్చబండకాడ పందిలేసి రంగు రంగు దీపా లెలిగించినారు. పందిలికి మావిడాకుల తోరణాలు కట్టారు. అంటిమాకు ల్దెచ్చి నిలపట్టారు. వూళ్ళో ఒక తిరనాల జరిగినట్లుండాది. వూరూరంతా ఆడజేరింది. నేనూ ఆడికి బోయ్యి ఏవి జెప్తారో యిందామని.

గుమ్మతి మింద దెబ్బ పడింది. పరవాలేదనుకున్నా!

గొంతెత్తినారు. 'బాగుండాదే!' అనుకున్నా!

అట్టనుకోని కుచ్చుంటే వాళ్ళు జెప్పిన కతేవో తెల్సునా?

ఆహా! పొద్దు మొలిసింది మొదులుకోని పొద్దు గూట్లో పడేదాక వంచి న్నడు వెత్తకుండా మట్టి పిసుక్కుండే మణుసులు కదా? నరం జివిగేటట్టుగా పొరకలాడ్తే గూడా నాలుగేళ్ళు నోట్లోకి పోలేని బతుకులు కదా? వాళ్ళకేవన్నా సిలవాలా? డ్రోవాలా వాళ్ళూ సంతోసంగా తవాసగా వుండల్ల గదా? అని అనుకోవాన్నా పన్లేదా ఆ ఎదవలు? అట్టనుకోనుంటే ఏకాదమ్మ కతనో బాల్నాగమ్మ కతనో సెవలకింపుగా దేసింగురాజు కతనో సెప్పల్లగదా! అవన్నీ పోనీలే! వాళ్ళు సెప్పేందింటాఉంటే నా కరికాలి మంట వుచ్చి కెక్కింది. నా పని పల్లేరిగాయుల మింద కుచ్చున్నట్టయింది. అంతే! తుండుగుడ్డతి యిదిలించి బుజానేసుకోని లేస్నా!




''రే! ... సాలుగ నాడికి నిలపండ్రా!?'' అన్నా.

బిడ్డల్ని పేసినారు. నిలపకపోతే యేంజేస్తార్లే! ఎదురుగా నిలబడుకోని మాట్లాడే మొగోడొకడా వుళ్ళో ఉంటే యింక నేనొక మొగోడని సెప్పుకో వాల్నా?

ఎడవ సెయ్యి పైకిలేసి యేసిన పందిలిమింద పడింది.

బారడు బోడుగుంబ్రోగిటి కుడిసేతి కొచ్చింది.

తరివినా! యాటకుక్క ఎంటబడి తరిఃవినట్టు తరిఃవినా. నాయాండ్ల తిరిగి సూసుంటే ఒట్టు. కయ్యాలే! ... కాలవాలే! ... కంపాలే ... పడ్తాలేస్తా పరుగో పరుగ్రని!

మీారే జెప్పండి!

ఇద్దరి కిద్దరు సాలనింకాఎదవ లేంది సెప్పేది? కావాలంటే కనుక్కుండేది. వద్దనుకుంటే సాలించుకుండేది మన సేతుల్లో పనా? మనసేతుల్లో పనయితే యింకే ఉండాది? దేవుడూలే? గీవుడూలే! వుళ్ళమీద బడి ఇదేనా ఈళ్ళు జెప్పేది? ...

ఎట్టా పట్టిందంటారా?

సాగులంతా పొలంవులోపని. రేత్రింట్లో పని ఆటాయాఃవారుంటే వోట్టు. పాలువార్తివా? .. బయిసార్తివా? అన్నారుగదా పెద్దోళ్ళు! అందుకే పాలువారకుండా మా పెద్దోళ్ళపే ర్నిలబెట్నా!

నా కయిదుమంది కొడుకులు, ఆరుమంది కూతుళ్ళు! !

ఆ ఏటా బాలింతరాలి కతాడికయ్ పొయ్యింది.


ఏసిన పడ కేసినట్టే!

సెట్టు కాస్తా ఉండాదని ఎరువు లెంపలెయ్‌కుండా కోసుకుంటానే ఉంటే ఏఃవయిపోతింది? ఒకనాటి కెండిపోతింది.

సవుర్లేకపోతే దీప్మారిపోతింది.

ఇదొకరు సెప్పాల్నా? పన్లే. అయితే నామాదిర శాతగాకుండా సేసుకుండె ఎదవలకుమాత్రం సెప్పా ల్పిందే!

పాప్మదిమాత్రం యేం జేస్తుంది? ఏఃవి




ఆహా! అడివిలో పచ్చులుండాయి. ఇట్లో యాగి లుండాయి. సీమలుండాయి. దోమలుండాయి ఇవిటికంతా ఎవుర్పెడ్తా ఉండారంత తిండి?

నారుబోసినాడన్ని నీళ్ళు బోయ్‌లేడా?

ఇద్దరి కిద్దరు సాలని మొరగతారే యీ ఎదవలు! వాళ్ళకు నోరెట్లొచ్చిందబ్బా! ... అట్టసుక్నుంటే — నేనులే. మా నాయఃనాలే. వాళ్ళనాయఃనాలే! ఎందుకంటే నేను మా నాయక కేడోవాణ్ణి. మా నాయిన వాళ్ళ నాయిన కెనిమిదోవోడు. వాళ్ళాయిన పదోవోడు.

ఆడట్టాపోనీ! — గొడ్డుబోతా ళ్ళుండారుగదా? వాళ్ళను పుట్టించ మను బిడ్డల్ని? ... శివుడాజ్ఞ లేంది సీమయినా కుట్టదని ఎరక్కుండా ఎట్టంటోట్ట వాగితే అప్పిటికి నేనా వూ ్ర పాణంతో వుణ్ణట్టా? సచ్చినట్టా?

ఆ పొద్దిట్నే ఆలోసించినా!

సెప్పి ది సెవల్లో యేసుకోకుండా ఆలోసించినా. ఆలోసిస్తే ఏ వయింది? ఇద్దో యీా గెతి పట్టింది.

జెయ్‌లేకనే ఎలబారిపొయ్యింది.

ఆ మాట దల్పుకుంటే మణుసెట్టెట్నో పోతింది—కడుపులో సెయ్యేసి దేవినట్లయితింది!

నేను తొలి కోడి కూసేయాళకాడ నిద్దర్లేస్తే, క్రూడా లేస్తావుండె. అది పొరక్కట్టెత్తుకోని సెత్తూడస్తావుంటే నేను సెత్తా సెదారం తట్టకేసి దిబ్బకెత్తతావుంటి. నేను శాద బాయిలో నీళ్ళు సేతావుంటె సంక నొక్కడవ, శాతింకొక్కడవ... తెచ్చి పోసుకుంటావుండె. నేను మోటగడ్తే అది పార సేతికి తీసుకోని పొలానికి నీళ్ళు కట్టా వుండె! అడివికి బోతే నాతో సర్‌సమానంగా కట్టెల్మోపు గట్టి తెస్తావుండె!

మేః విద్దరు దోవన్న నడస్తావుంటె...వ్వ! ఎందుకులే సెప్పుకుండేది?

పాణంలో పాణంగా బతకతావుణ్ణాడదాన్ని అన్యాయంగా పాణం తీసేస్తి! తీసే సిప్పుడు నేను మాత్ర మేఃవి వారుకుంటావుండా?

ఆడదాని సేతిలో అర్తం మొగోడి సేతిలో బిడ్డ దక్కవంట!

దాని సేతిలో అర్తఃవా? పాలు పొంగినట్టు పొంగతావున్నే! నా సేతిలోనేగదా పదకొండుమంది బిడ్డ్ని పదారు దోవలైనారు.

నేను మాత్రఃవేది జేసేది?

ఒంటిసేతి కాపరం కాపరం గాదనీ, ఒంటి సేత్తో నీళ్ళు తాగితే తాగినట్లుకాదనీ అది బిడ్లను గాలి కొదిలేసి నాతో కూడా మాడా పన్జేస్తావుండె. గాలికి పెరిగిన బిడ్డ్ని గాలికే కొట్టుకోనిపాయ్‌రి !

నాకున్నేం ధై దెకరాలు. అయిదుమంది నా కొడుకులు అయిదురోండ్ల పదసేతు లేసుంటే— యింకా పదిమంది బతికేవోళ్ళు!

దున్నపోతయి పుడ్తే దున్ని సావల్లంట. అన్న దమ్ముళ్ళయి పుడ్తే యేర్ని పోవాలంట. పాయ్‌రి. అన్నదమ్ముళ్ళేరు పాయ్‌రి. అయిదు మం దయి దెకరాలు పంచుకుండ్రి. ఒకొకడి కొక ఎకరా వొచ్చె. అది గూడ అమ్ము కుం డ్రెదవలు. అమ్ముకుంటే యేఃవాయె? సేసిన సారాయి నీళ్ళ బాకీల్కి రె!

నా కొడుకులు వూలమ్మిన సోట్నే కట్లమ్ముతా వుండారు.

కాలం మారిపాయ. కందులు గుగ్గుళ్ళాయె! ఈ కాలం పిలకాయులు ఎవుడు గెడిసేపు నడుఃవొంచి పన్జేస్తా వుండాడు? శాతల్దాక సొక్కాయి, కాళ్ళ దాక సారాయి తగిలించుకుండేది. గొంతులో అన్ని కాపీనీళ్ళు పోసుకునేది. పాయ్ గుంట కట్టమింద కుచ్చుండేది. వూరికే కుచ్చుంటారా? లేదే ! కొందురు పుల్జాదఃల వాడితే కొందురు కాయితా లాఃడేది.

ఇంక పంటేల్లఃవి పండతాయి? వూళ్ళేఃవి బాగు పడ్తాయి?

''ఒరే నాయినా యిట్టాగా దిట్టా పొండ్రా అంటే యినే వాడుడెవురు? మా కాలంలో యిట్ట గాదు. పెద్దంతరం సిన్నంతరం వుండె. పెద్దోళ్ళు జెప్పిన మాటల్ని సిన్నోళ్ళు యింటావుండ్రి. ఇని ఆమాదిర నడ్పుకుంటావుండ్రి. ఇప్పుడు పిల కాయిలా? అయ్యో రాఃవా! తలకాయికి సెప్పు లడగతా వుండారే?

ఇంక వాన్లు కురవమంటే ఎట్టా కురస్తాయి? వాన్లు కురవ్వు. ఈ పిలకాయిలు పన్లుజెయ్యరు. పంట్లు పండవు. పంట్లు పండకపోతే యేం జెయ్యల్ల? మణసల్ని మణుసులే పెరక్కతినల్ల. నా ఎ్రరిగాలా? ఇప్పుడు మాత్రం పెరక్క తినకుండా వుండారా?

ఎవురేడ బోతే మన కేఃవనుకుందాఃవంటే వుండ్లేదే పాడుమణుసు! ఈ లోకంలో మణుసున్న నా కొడుకు లెవురూ రతికెక్కరు!

ఎవుడి కతో ఎందుకు? నాకత నేన్జూసుకుంటే సాల్దా? ఈ వూళ్ళో నూరు కడవుండాది. ఏ కడపతో నేను కాలుబెట్టంది? ఎవుడి కే కష్టవొఃచ్చినా ఆ కష్టం నాకే వొచ్చినట్టు బాదపడంది? ముక్కు నొచ్చినా మూతి నొచ్చినా ముందు నే నుంటావుంటి. ఈ సేతల్తో ఎన్ని పాడెలు కట్నానో? ఎన్ని పీనిగల్ని బుజాలమింద మోసినానో? ఎంతజేస్తే మాత్రఃవే వుండాది? సేసినంతసేపు సెయ్యించుకుండ్రి. కాలూ సెయ్యా సక్కరంగా వున్నెంతకాలం నేనూ జేస్తి. వూరికిం తువకారం జేస్నెదవే? అని ఈ పొద్దా

కెదవ తల్సుకుంటూ వుంటాడా? అట్టా తల్సు కుండేటిగా వుంటే మనవి మణిసి జలమా లెందు కవతాయి?

ఈ పంచనబడి 'కుయ్యో! మొర్రో!' అని మొత్తుకుంటావుంటే 'ఏందిరా! పాపుడా!' అని పలకరించే నాదుడుండాడా?

పలకరించకపోతే పొయ్యింది—పడాసికా లాడ్తా వుండారే? వాణి కొడుకు లిట్టంయిపొయ్‌రి, కూతుళ్ళట్టయి పొయ్‌రని!!

కూతుళ్ళ మాట తల్సుకుంటే కూడుడికిన ట్టుడికితింది కడుపు.

మొగోళ్ళా? యాణ్నో ఒకసోట ఎట్నో ఒకట్ట గోసిపేత పెట్టుకోనైనా బతికి పోతారు. ఆడ పిలకాయి అట్టగాదే?

ముదిరిపొయ్‌రి. ఆడ పిలకాయిలందురూ బెండ కాయిలు ముదిర్నిట్టు ముదిరిపొయ్‌రి. ఏం జెయ్యల్ల?

కన్నెదవన్నేను. కాలూ జెయ్యాడకుండా యిద్దో యిట్టా పడుండా!

ఉండారు. అదా? ఏం జేస్తారో పెయ్యిండి సూద్దాం వని మొండికేసుకోని కుచ్చుణ్ణింది.

ఒరే అబ్బోడా!... అమ్మో లచ్చిమీ!... నాయినా పర్దేసూ!... ఒరయ్యా ఎంగటేసూ! మీరన్నా జెప్పండ్రా!! ఇది నాయమేనో మీరే ఆలోసించండ్రా!

అవా! నేనెట్టా దాని మెళ్ళో మూడు ముళ్ళే య్యించలేకపోతి—కూడా బుక్కెదవల గతే ఆడికే ఉండాది. అదెవుణ్నో ఒకణ్ణి సేసుకోని దాని బతుకది బతకతానంటే నడిమిద్దె ఈళ్ళ కెందుకురా ఈ గుల?

ఏం? కడజాతోడయితే మాత్రమేంది? కన్ను గుడ్డా? కాలు కుంటా? వాడేం మణిసిగాదా? వాడికి మణుసు లేదా? ఈ ఎదవల కంటే వాడే మేలు గదా? కట్టుకున్న దాన్నేలుకుంటానంటూ ఉండాడు?

ఒరే నాయినా! మీరన్నా. జెప్పండ్రా వాళ్ళ జోలికి బోవద్దని.

పొడుగు, ఒక్కటిన్నర మూర వెడల్పు తిన్నె!

ఆ తిన్నె మీంద ముకుందయ్య!

ఆ ముకుందయ్యే తన కడుపు సొదను నిత్య పారాయణం చేస్తుంటాడు. వినని వాళ్ళు వింటుం టారు. విని విని విసిగిపోయిన వాళ్ళు వినకుండా పోతుంటారు.


అనుస్యూతంగా సాగిపోతూ ఉండిన పారా యణం ఒక్కనా డాగిపోయింది.

ముకుందయ్య మూసిన కన్ను తెరవలేదు.

"అయ్యో! పాపం, ముకుందయ్య సచ్చిపోయ్ నాడే!" అన్నారు వూళ్ళోవాళ్ళు.

"సావలేదురా! సంపేసినార్నాడండి. గొంతెట్టా కమిలిపొయ్యుండాదో?...మెడ మీంద నరా లెట్లా ఉబ్బుండాయో? కనిపించలా? మీకేవన్నా కండ్లు దొబ్బినాయా?"

కండ్లుండి చూసిన వాళ్ళు కసురుకుంటున్నారు.




కూడా బుక్కెదవలు. కూర్చేసుకుంటే కుండ గాలు. లేకుంటే కడుపుగాలు!

అదా? అందర్నీ అన్యాయం జేసి దాని దోవది జూసుకుండె!

ఇంకీ ఆడబిడ్లు—ఏం జేస్తారు?

పెద్దమ్మి పెండ్లిగాకముందే కడుపు దెచ్చు కుండె. కడుపు జించుకుంటే కాళ్ళమీంద పడ్తుందని కడుపులోనే యేసుకుని దానికంత నాటుమందు మింగిస్తె మొదిటి పాణానికే మోసమొచ్చె!

రొండోది లేసిపొయు. యాడుండాదో? ఎట్టా బతకతా ఉండాదో? ఆ మండేవోడికే ఎరిక!

"పెద్దక్క మాదిర సెయ్‌రాని పనీ జెయ్యను. సిన్నక్క మాదిర సిగ్గూ సెరం లేకుండా లేసిపోను. నేన్నేనుగా బతకతా!" నని మూడోది ఎవుణ్నో ఒకణ్ణి కట్టుకుండె. ఈళ్ళందర్నీ ఎదిరించి నిల బడుకుండె. నిలబడ్తయేమాయె? వూళ్ళో వాళ్ళేంది? కూడా బుట్నోళ్ళే కాకులు బొడ్చినట్టు పొడ్సిరి. 'కడజాతోణ్ణి కట్టుకున్న కసుమాలపుముండా! మా కండ్లకెదురుగా ఉణ్ణావంటే నిలవనా సీరేస్తాం. కిర్సనాలు పోసి కాల్చేస్తాం!' అని బెదిరిస్తా

ఎవుర్తో జెప్పుకోని మాత్రమేం జేసేది? సేతు లారా సేసుకుణ్ణింది—అనబవించక తప్పితిందా?

అందుకే మణిసయి పుడ్తె ముందు సూపుండల. ముందు సూపు లేని మణసల కంటే గొడ్లే మేలు!!

వద్దు నాయినా వద్దు. ఈ గెతి పగోడిక్కూడా వద్దు. ఎంత జెప్పినా ఈ కడుపు సొద ఆరేదీగాదు, తీరేదీ గాదు.

రచయిత —

సుజలాం సుఫలాం సస్యశ్యామలమని కీర్తింప బడిన ఈ పవిత్ర దేశంలో నిద్ర లేచీ లేవక ముందుగానే చంకన కడవలు వేసుకొని వందలాది మంది వనితలు తాగే నీళ్ళ కోసం వలసపోతున్నారు. వర్ణవర్గ విభేదాలు మూటగట్టి మూలబెట్టి జాతీయ తను తలకెత్తుకోవాలని తపన పడుతున్న నేలలో ఇట్లాంటి కడుపు సొదలు రొదలు చేస్తున్నాయి. పల్లెసీమలు దేశ సౌభాగ్యసీమలు గదా మరి?

సౌభాగ్యసీమగా పేరందిన అది ఒక పల్లె! ఆ పల్లె నడిమయాన మూడంకణాల పూరిల్లు. ఆ పూరింటి ముందర మూడు మూడు ఆరు మూరల

చచ్చేపొయ్‌నాడో? చంపేసినారో? ముకుం దయ్య ఇక లేడు. పూరింటి అరుగుమీంద నిత్య పారాయణమూ లేదు.

పల్లెల్లో అన్ని న్యాయాలు అన్యాయాలుగా మారినా ఇంకా ఒక్క న్యాయం మాత్రం బతికి బట్టకట్టుతా ఉండాది.

తలా ఒక్క చెయ్యి వేసినారు.

ముకుందయ్య మట్టిలో కలిసిపోయినాడు.

అయితే—ఆ తిన్నె మీంద కూలబడి దినమూ దుమ్మెత్తిపోస్తా ఉంటే తమ పరువు గంగపాలయి పోతూ ఉందని తపించిన ముకుందయ్య అయిదుమంది కొడుకుల్లో ఒక కొడుకే తప్పతాగిన స్థితిలో తండ్రి గొంతు పిసికి చంపిన సంగతి ఎవ్వరికీ తెలియదు.

ఆస్తిపాస్తుల కోసం ఒకరి గొంతును ఇంకొకరు నులుముతున్నారు. పదవుల కోసం ఒకరి గొంతును ఇంకొకరు తెగేస్తున్నారు. పరువుపోతూ ఉందని కన్న తండ్రిని కొడుకే గొంతు పిసికి చంపిన దేశంలో పుట్టిన రచయిత న్నేను!

ఎవరితో చెప్పుకోమంటారీ కడుపుసొద. ●